# న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : ఇతరాలు
సెక్షన్ పరిధి : పోలీసు వ్యవహారాలు
ఉప సెక్షన్ పరిధి : ప్రథమ సమాచార నివేదిక

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

ఏదైనా నేరం జరిగినప్పుడు గానీ, జరుగుతుందని అనుమానించినప్పుడు గానీ పోలీసులకు అందిన ప్రథమ సమాచారాన్ని రాసుకోవడమే " ప్రథమ సమాచార నివేదిక " ( First Information Report ) అంటారు.

## విపులంగా న్యాయ వివరాలు

ఎఫ్ ఐ ఆర్ కేసుకు పునాది లాంటిది.
ఎఫ్ ఐ ఆర్ వ్రాతపూర్వకంగా గానీ, నోటి మాటగా గానీ ఇవ్వవచ్చును.
నోటి మాటగా వచ్చిన ఫిర్యాదును సంబంధిత పోలీసు అధికారి వ్రాసి ఆ ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తికి చదివి వినిపించి అతనిచే సంతకం తీసుకోవాలి.
ప్రతి ఫిర్యాదును ప్రభుత్వం నిర్వహించే రిజిస్టర్ లో వ్రాయవలెను.
ఫిర్యాదు దారునకు ఎఫ్ ఐ ఆర్ ప్రతి ఉచితంగా పోందే హక్కు కలదు.
ఎఫ్ ఐ ఆర్ ను సాక్ష్యంగా పరిగణించలేము కానీ కేసు తీరు తెన్నులను పోల్చి చూసుకోగల విలువైన పత్రంగా భావించవచ్చు.
ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడానికి దర్యాప్తు చేయనవసరం లేదు.
ఎఫ్ ఐ ఆర్ ప్రజాపత్రం ( పబ్లిక్ డాక్యుమెంట్ ).

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ 154 Cr.P.C

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

దగ్గరలోని పోలీసు స్టేషనులో సమాచారం అందించవచ్చు.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

ఎఫ్.ఐ.ఆర్ కు నిర్ధిష్టమైన ఫారము లేదు
కేవలము క్రింది విషయలను పొందుపరిస్తే చాలు : -

1. సమాచారము అందిస్తున్న వ్యక్తి పేరు.
2. నిందితుని పేరు. అడ్రస్సు
3. నేరము గురించి వివరాలు
4. సాక్షుల పేర్లు
5. ఎఫ్ ఐ ఆర్ రికార్డు చేయడానికి సంబంధిత పోలీసు అధికారి నిరాకరించకూడదు.
6. అలా నిరాకరించిన పక్షంలో ఫిర్యాదుదారుడు ఆ విషయాన్ని తెలియజేస్తూ పోలీసు సూపరిండెంట్ గారికి వ్రాత పూర్వకంగా గానీ స్వయంగా గానీ, పోస్టు ద్వారా గానీ పంపవచ్చును.

## తరువాత

పోలీసు దర్యాప్తు మొదలవుతుంది. కోర్టులో కేసు ఫైలు చేయబడుతుంది, తగు విధంగా కేసు నడపబడుతుంది.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

ఒకవేళ పోలీసువారు ఎఫ్.ఐ.ఆర్ రికార్డు చేయుటకు నిరాకరిస్తే, న్యాయ సేవా అధికార సంస్థను ఆశ్రయించవచ్చు.